నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-దర్శి : దర్శనాపురి వనిత వాసవి క్లబ్ సహకారంతో ఆదివారం పేద మహిళ లోకసాని కొండమ్మకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. దర్శనాపురి వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు కొల్ల సుజాత మాట్లాడుతూ నాలుగు సంవత్సరముల నుండి ప్రతినెల ఒకరికి చొప్పున పేద వారికి ఉచితంగా నిత్యవసర పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు మునగా నీలిమ, కార్యదర్శి మునగా లక్ష్మీ కుమారి, కోశాధికారి మునగ మహాలక్ష్మి, ఇంకా తెల్లాకుల సత్యలక్ష్మి, తల్లం సత్యవతి,అన్నా కుసుమకుమారి,పానుగంటి వైదేహి, మేడ శశికళ, దేసు సంధ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మునిగా నరసింహారావు వనిత వాసవి క్లబ్ మహిళలు అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

జార్ఖండ్ నుంచి సైకిల్ యాత్ర

విశాలాంధ్ర-ముండ్లమూరు : జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచి నుండి ఇరువురు యువకులు సైకిల్ యాత్ర చేపట్టారు. బికాస్ మహతో, లాల్ బిహారీ మహతో, యువకులు ఆయా రాష్ట్రాలలోని ఆచారాలు, సాంప్ర దాయాలు, ఉద్యోగాలు, ప్రజల స్థితిగతులు, వ్యవసాయ పంటల వివరాలు, తెలుసు కునేందుకు బయలుదేరిన యువకులు ఒరిస్సా రాష్ట్రం, చత్తిస్గడ్ రాష్ట్రాలు పర్యటించి ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం విజయవాడలో మీదుగా ముండ్లమూరు కు ఆదివారం వచ్చారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర వారి తో చర్చించగా ఇండియాలోని పలు రాష్ట్రాలలో ఆచార సాంప్రదాయ వ్యవహారాలను తెలుసుకునేందుకు యాత్ర చేపట్టినట్లు తెలిపారు. అనంతరం కడపకు బయలుదేరి వెళ్లారు. అక్కడనుండి ఢిల్లీ చేరుకుంటామని తెలిపారు.

మంత్రి సురేష్ ఆదేశాలతో నూతన విద్యుత్ తీగలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మంత్రి సురేష్ ఆదేశాలతో మండలం లోని పిడికిటివానిపల్లి పంచాయితీ లోని ఎర్రబాలెంలో అధికారులు కొత్త విద్యుత్ తీగలను అమర్చారు. ఎర్రబాలెంలో విద్యుత్ స్తంభాలకు ఉన్న పాత విద్యుత్ తీగలను మార్పించాలని ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను వైకాపా నాయ కులు, గ్రామస్థులు అడిగారు. దీంతో మంత్రి సురేష్ ఆదేశా లతో విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలకు ఉన్న పాత విద్యుత్ తీగెలను తీసివేసి కొత్తతీగలను అమర్చడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొత్తపట్నం సముద్రపు ఇసుకను సేకరించిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు : నా భూమి నాదేశం కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు కొత్తపట్నంలో సముద్రపు ఇసుకను సేకరించారు.కొత్త పట్నం మండల అధ్యక్షులు నాటారు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యములో కొత్త పట్నం బీచ్ దగ్గర మట్టిని సేకరించటం జరిగింది. ఈ సందర్భముగా బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లడుతూ నిన్న చంద్ర బాబు నాయుడు గారిని అరెస్ట్ చేయటాన్ని తీవ్రముగా ఖండించారు. తదుపరి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లడుతూ ఇంత అరాచక ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని. ఒక ప్రక్క ఢిల్లీ లో భారత దేశం ఆతిథ్యం ఇచ్చి జి 2 0సదస్సును ప్రపంచము నలుమూలలనుండి అనేక మంది ముఖ్య నాయకులూ. అనేకమంది పారిశ్రామిక వేత్తలు తరలి వచ్చి భారత దేశంలో పెట్టుబడులు పెట్టటానికి ముందుకు వస్తున్న సమయములో దేశ ప్రజలు అందరూ జి2 0సదస్సుపై నిమగ్నమై ఉన్న సమయములో ప్రజల మనస్సులను ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజల మనస్సును డైవర్ట్ చేయాలని. పెట్టుబడులు రాకుండా చేయాలనే దుర్మార్గ మైన ఆలోచనతో ను. భారత దేశ ప్రతిష్టను దెబ్బతీసేల జగన్ పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ శ్రీ సేగ్గం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపాటి అజయ్,జిల్లా ఉపాధ్యక్షులు అమరసింహ, అల్లరి రామయ్య,గీతాంజలి,రాము, కృష్ణవేణి, వనజ, నాదారు తులసి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెండవరోజు జేసీఐ వారోత్సవాలు

విశాలాంధ్ర-ఒంగోలు : జెసిఐ వారోత్సవాలు రెండవ రోజు కూడా ఘనంగా నిర్వహించారు. జెసిఐ వారోత్సవాలలో భాగంగా ఒంగోలు పివిఆర్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన ఆటల పోటీలలో నగరంలోని వివిధ పాఠశాలల నుంచి భారీ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కార్యనిర్వాహణ అధికారిగా జెసి పాస్ట్ ప్రెసిడెంట్ సోమినేని సురేష్ వ్యవహరించారు. విద్యార్థినీ విద్యార్థులకు రన్నింగ్ రేస్, స్లో సైక్లింగ్, షార్ట్ పుట్, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ తదితర క్రీడలు నిర్వహించారని జెసిఐ అధ్యక్షులు పి ఆంజనేయులు తెలిపారు. పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల అనగా సెప్టెంబర్ 15వ తేదీన జరిగే నటువంటి గ్రాండ్ డే కార్యక్రమంలో బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని జెసి వీక్ చైర్మన్ జాహ్నవి జనార్ధన్ తెలియజేశారు. ఈ ఆటల పోటీల కార్యక్రమాన్ని ఆత్మకూరు బ్రహ్మయ్య, వివి రమణ, వి.శ్రీరాముల రెడ్డి, జాలి రెడ్డి, కసిబిసి నాగేశ్వ రరావు, నాయుడు మాల్యాద్రి పర్యవేక్షించారు.

12,13తేదీల్లో క్రీడల పోటీలు

విశాలాంధ్ర-కంభం : కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 12 మరియు 13 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో మండల స్థాయి క్రీడల పోటీలు మరియు ఎంపికలు నిర్వహించ బడతా యని పాఠశాల ప్రధా

నోపాధ్యాయులు బి.మాల్యాద్రి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులు తమ పాఠశాల అకడమిక్ మానిటరింగ్ యాప్ నందు వారి పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలనీ, ఈ పోటీలు అండర్ 14, అండర్ 17 కేటగిరిలలో నిర్వహించ బడతాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలనుండి ఈ క్రీడలలో పాల్గొనవచ్చని తెలిపారు.

మొదలైన అంతర్మథనం

- నేడు ఒంగోలులో వైసీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లతో విజయసాయిరెడ్డి సమావేశం
- నియోజక వర్గాల వారీగా ప్రత్యేక సమావేశం
- బలాలు, బలహీనతలపై దృష్టి సారించే అవకాశం
- అధికార పార్టీ నేతలలో ప్రారంభమైన గుబులు

విశాలాంధ్ర-ఒంగోలు :
జిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లలో గుబులు మొదలయ్యింది. నియోజక వర్గాల వారీగా పరిస్థితులను పరిశీలించేందుకు ఇక్కడ పరిస్థితులను అడిగి తెలుసు కునేందుకు, బలాలు, బలహీనతలపై దృష్టి సారిం చేందుకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంపి విజయసాయిరెడ్డి సోమవారం ఒంగోలులో ఎమ్మెల్యేలతో, నియోజక వర్గం ఇన్‌చార్జ్‌లతో, అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులతో విడివిడిగా సమావేశం కానున్నారు. అందులో భాగంగా విజయసాయి రెడ్డి ఆదివారం రాత్రే ఒంగోలు చేరుకున్నారు. అయితే జిల్లాలో ఎమ్మెల్యేలు నియోజక వర్గాలలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. రానున్న ఎన్నికలలో తమకు సీటు వస్తుందో రాదో అర్థంకాక ఏమీ చేయలో పాలుపోక అంతర్మ థనానికి గురవుతున్నారు. విజయిసాయిరెడ్డి సమావేశంలో ఆయన ఏమీ ప్రశ్నిస్తారో, తమ నియోజక వర్గం పరిస్థితులు ఆయనకు తెలియకుండా ఉంటేనే బాగుంటుందనే ఉద్దేశ్యంతో నాయకులు ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా ఒంగోలు నియోజక వర్గానికి సంబంధించిన సిట్టింగు ఎమ్మెల్యే, ఐదు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రిగా పనిచేసిన బాలినేని శ్రీనివాసులరెడ్డి ఒంగోలు సీటును ఆశిస్తున్నారు. అయితే ఆదే సమయంలో గతంలో ఒంగోలు పార్లమెంటుకు ఎంపిగా పనిచేసిన, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి కూడా ఒంగోలు అసెంబ్లీ సీటుపై కన్నేశారు. తనకు ఆదే సీటు కావాలని ముఖ్యమంత్రి వద్ద పట్టుపట్టినట్లు సమాచారం. ఈ పాటికే బాలినేనిపై కొంత అసంతృప్తితో ఉన్న జగన్ ఎక్కడ వైవి సుబ్బారెడ్డి వైపు మొగ్గు చూపుతాడో నని ఆందోళన చెందుతున్నారు.అంతే కాకుండా ఒంగోలు నియోజక వర్గంలో కూడా బాలినేని హవా తగ్గింది. గతంలో ఉన్న ప్రజాదరణ లేదు. నాలుగున్నర సంవత్సరాల పాటు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టకుండా కేవలం ఎన్నికల ఆరు నెలల ముందు ఎక్కువ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రజలలో ఉన్నట్లుగా అధిష్టానం గుర్తించేలా నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపద్యంలో విజయసాయి రెడ్డితో సమావేశం బాలినేనికి కొంత ఇబ్బందికరంగా మారే అవకాశం వుంది. అదే విధంగా సంతనూతలపాడు నియోజక వర్గంలో ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌పై ఆదే పార్టీకి చెందిన నాయకుల నుండి వ్యతిరేకత వస్తుంది. కొన్ని గ్రామాలలో అయితే ఆదే పార్టీకి చెందిన నాయకులు తమ గ్రామాలలోకి,కాలనీలలోకి రావద్దంటూ ఇంటింటికి కార్యక్రమంలో ఫ్లక్సీలు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా నియోజక వర్గంలోని నాలుగు మండలాలకు చెందిన కమ్మ కులస్థులు సుధాకర్ బాబుకు సీటుఇవ్వంటూ సమావేశాలు కూడా ఏర్పాటు చేశారు.టిజెఆర్‌కు దాదాపుగా నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో ఇంటింటికి పూర్తి చేసినా అది కేవలం పెటిఎం బ్యాచ్‌తో జరిగినవే తప్ప ప్రజలతో కాదని, కేవలం వాలంటీర్లు, ఆపార్టీకి చెందిన కొద్దిపాటి నేతలతో జరిగిందనే వాదన ఉంది. గుండ్లకమ్మ ప్రాజెక్టుపై మరమ్మత్తుకు గురయిన గేట్లను కూడా నిర్మించలేని ఎమ్మెల్యేగా, కనీసం ఒక్క గ్రామంలో కూడా తాగునీరు అందించలేని ఎమ్మెల్యేగా, కేవలం స్టేట్‌మెంట్ల ఎమ్మెల్యేగా టిజెఆర్ ముద్రపడ్డారు.ఈ విషయాన్నీ అధిష్టానం దృష్టికి పోయిన నేపద్యంలో ఆ మచ్చను మాన్పుకొనేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఈ సమావేశం టిజెఆర్‌కు కూడా ఇబ్బందులకు గురిచేసే అవకాశం వుంది. దర్శి నియో జక వర్గంలో వర్గపోరుతో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాటికే ముఖ్యమంత్రికి వ్యతి ఒకంగా వాఖ్యలు చేయటంతో అధిష్టానం దాదాపుగా మద్దిశెట్టిని దూరంగా ఉంచింది. ఈ పాటికే ఆ నియోజక వర్గం నుండి పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సిద్దమయినట్లు సమాచారం. ఈ నేపద్యంలో ఈ సమావేశం మద్దిశెట్టికి కూడా ఇబ్బందిగా మారే అవకాశం వుంది. కనిగిరి నియోజక వర్గానికి సంబం ధించి ఎమ్మెల్యే బుర్రా మధుసూధనరావు కూడా నియో జక వర్గంలో వ్యతిరేకతను మూటకట్టుకున్నారు.

అక్కడ అధికార పార్టీకి చెందిన సమాజిక వర్గం బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్యేగా ఒప్పుకోవటం లేదు.ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా గ్రూపు రాజకీయాలు నడుతు పుతున్నారు. జిల్లా వైసీపీ అధ్యక్ష పదవి ఇచ్చినా, టిటిడి పాలక బోర్డు డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చినా అవి మూడు నాళ్ల ముచ్చటగా మారాయి. ఈ నేదప్యంలో విజయసాయిరెడ్డితో సమావేశం ఆయనకు కూడా పచ్చివెలక్కాయ గొంతులో పడ్డ చందంగా మారిందని స్థానిక నాయకులు అంటున్నారు. గిద్దలూరు నియోజక వర్గానికి సంబంధించి ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పార్టీకి దూరంగా ఉంటున్నారు.ఇటీవల కాలంలో ఆయనే ప్రెస్‌మీట్ పెట్టి తనకు ఈ సారి గిద్దలూరు సీటు లేదని, ఈ స్థానంలో అంబటి రాంబాబు పోటీ చేస్తారని ప్రకటించారు.ఈ విషయం పట్ల ఆయన మానసికంగా సిద్ధ పడ్డారనే విషయం ఈ ప్రెస్‌మీట్ ద్వారా తెలుస్తుంది. దీంతో ఈ సమావేశం పట్ల రాంబాబు ఎక్కువ ఆసక్తి చూపకపోవచ్చు.మార్కాపురం నియోజక వర్గానికి సంబంధించి ఎమ్మెల్యే మేరుగ నారార్జున రెడ్డి పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తిఉన్నాయి. స్థానిక నాయ కులు కూడా ఆయనకు దూరంగా ఉంటున్నారు. అధిష్టానం కూడా ఎమ్మెల్యేతో విముఖతతో ఉన్నట్లు సమాచారం.

ఈ నేపద్యంలో ఈ సమావేశం కొంత మేర ప్రాముఖ్యత సంతరించుకుంది.అలాగే యర్రగొండపాలెంకు సంబంధించి మంత్రి సురేష్ పట్ల స్థానికంగా వ్యతిరేకత ఉంది. మంత్రిగా ఉండి కూడా నియోజకవర్గానికి ఎటువంటి అభివృద్ధి లేదనే వాదన ఉంది. ముఖ్యమంత్రి పరిశీలనలో కూడా సురేష్ పట్ల అసంతృప్తి తో ఉన్న ఎమ్మెల్యేల జాబితా లో ఉన్నారు.ఈ నేపద్యంలో ఈ సమావేశానికి కొంత మేర ప్రాముఖ్యత సంతరించుకుంది. అలాగే కొండపి నియోజక వర్గానికి సంబంధించి ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబు పై కూడా నియోజక వర్గంలో అధికార పార్టీ నాయకులలో వ్యతిరేకత ఉంది. పార్టీలో గ్రూపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. ఈ నేపద్యంలో జరుగుతున్న ఈ సమావేశం పట్ల నాయకులందరి మనసులో గుబులు రేపుతుంది.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

- ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి
- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారాయుడు డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో మరోవైపు చాలి చాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు విమర్శించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సమావేశం ఆదివారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అందే నాసరయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పోరుమామిళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్‌లో పనిచేసే కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని ఎన్నికల ముందు పదే పదే ప్రకటించిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ప్పటికి నేటికీ ఏ ఒక్కరిని కూడా రెగ్యులర్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన సబ్బులు, నూనె, బట్టలు, పాదరక్షలు నేటికీ ఇవ్వలేదని, దీంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మృతి చెందిన కార్మిక కుటుంబాలకు వారి స్థానంలో ఉద్యోగాలు ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ అధికారులు ఎక్కడ అమలు చేయడం లేదని విమర్శించారు. మార్కాపురం మున్సిపాలిటీలో మొత్తం తొమ్మిది మంది కార్మికులు మృతి చెందగా వారి స్థానంలో ఏ ఒక్కరికి నేటికీ కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. అందులో భాగంగా లాభాలతో నడుస్తున్న ఎల్ఐసి, రైల్వేలు, పౌర విమానయాన శాఖ, బిఎస్ఎన్ఎల్, హిందుస్థాన్ పెట్రోలియం కెమికల్స్, గంగవరం, శ్రీకృష్ణపట్నం పోర్టు తదితర లక్షల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం అంబానీ ఆదానీ లకు కారు చౌకగా విక్రయిస్తూ ప్రజా సంపదను దుర్వినియోగం చేస్తుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు విమర్శించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టి.హరిబాబు, సహాయ కార్యదర్శి మేకా వెంకటేశ్వర్లు, నాసర్ వలి, నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఈర్మియ, నియోజక వర్గ ఏఐటియుసి అధ్యక్షులు ఏలూరి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా పులి రాజేష్

విశాలాంధ్ర-కంభం : కంభం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పులి రాజేష్, పెద్దరా వీడులో వీధులు నిర్వహిస్తున్న పులి రాజేష్ బదిలీపై కంభం ఎస్ఐగా నియ మితులయ్యారు, కంభం ఎస్ఐగా ఉన్న వి.నాగ మల్లేశ్వరరావు అర్ధవీడు ఎస్ఐగా బదిలీపై వెళ్ళారు.

ఆవుదేవర దేవస్థానంలో బైరెడ్డి, దారపనేని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లె గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ ఆవుదేవర, శ్రీకృష్ణుని మందిరంలో ఆదివారము కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి ఎంతో సహాయ సహకారాలు అందించిన దారపనేనికి ఆద్యాంతం రుణపడి ఉంటామని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య అండ్ బ్రదర్స్, చెనికల మాలకొండయ్య (పెద్దాయన) దంపతులు, బొడ్డు రవి బ్రదర్స్, చెనికల ప్రభాకర్ బ్రదర్స్, మానం మల్లికార్జునరావు దంపతులు అండ్ బ్రదర్స్, మానం గురవయ్య, బొడ్డు గురవయ్య, చెనికల శ్రీనివాసరావు దంపతులు, పుల్లయ్య దంపతులు, నూతల పాటి వెంకటేశ్వర్లు అండ్ బ్రదర్స్, చెనికల నాగరాజు, నాగార్జున, మహేష్, కృష్ణయ్య, సురేష్, మనోజ్, ప్రభాకర్, దారపనేని రాజేంద్రప్రసాద్, మట్లే రాహుల్ యాదవ్ దంపతులు, మోరు బోయిన నర సింహారావు యాదవ్, చప్పిడి చినమాల కొండయ్య కుటుంబ సభ్యులు, మానం కొండలరావు, తదితరులు భారీ సంఖ్యలో హాజరై దారపనేనికి గుడి నిర్మాణానికి, గుడి అభివృద్ధికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

పోలేరమ్మకి విశేషపూజలు

బోనాలు సమర్పించుకున్న మహిళలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలకేంద్రమైన పుల్లలచెరువులో వర్షాలు కురిసి పాడిపంటలతో తులతూగాలని కోరుకుంటూ గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారికి గ్రామస్థులు ఆదివారం విశేషపూజలు నిర్వ హించారు. గత నాలుగురోజులుగా పోలేరమ్మ, పోతురాజు, అంకమ్మఅమ్మవార్లకు, వీరబ్రహ్మేంద్రస్వామి, కోదండరామ స్వాములకు నీళ్లతో అభిషేకాలు నిర్వ హించారు. ఆదివారం పోలేరమ్మ, పోతురాజు, అంకమ్మ అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. పొంగళ్ల నైవేద్యం సమర్పించారు. గ్రామంలోని మహిళలు ఊరేగింపుగా వచ్చి పోలేరమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. వర్షాలు కురిసి, పాడిపంటలతో గ్రామస్థులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

జనసేన నాయకుల ఎదుట వాపోయిన స్థానికులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని కొత్తపట్నం బస్టాండ్ శివా లయం వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించి జన చైతన్య యాత్రను జనసేన నాయకులు ఆదివారం ప్రారంభించారు. 7వ డివిజన్‌లో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వారి ముందు స్థానికులు వాపోతూ సమస్యలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు,ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకట్రావు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్,కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి ఉన్నారు.

వయసుతో నిమిత్తం లేకుండా ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి

మాజీ జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

విశాలాంధ్ర-ఒంగోలు : వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని ఒంగోలు నగరంలో నిర్వహించారు.స్థానిక ఆర్టీసి బస్ స్టాండ్ వద్ద గల హోటల్ మౌర్య నందు జరిగిన సమావేశంలో అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర కోశాధికారి శివ శంకర్ అధ్యక్షత వహించారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా నిరంతరం క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ ను మరింత అభివృధ్ధి పథంలో నడిపించాలని సూచించారు.రాష్ట్ర కార్యదర్శి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ డిసెంబర్ 8,9,10 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశాలపై చర్చిండం జరిగిందని తెలిపారు.నవంబర్ మాసంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చిం చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్, విశ్రాంత ఎస్పీ కాకుమాను రాజా శిఖామణి,ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు కుర్ర భాస్కర్ బాబు, మహిళా కార్యదర్శి వనజ,కార్పొరేటర్ అశ్విని, ఈ సమావేశానికి మాస్టర్ అథ్లెటిక్స్ చైర్ పర్సన్ డాక్టర్ రాజా శిఖామణి, ,రాష్ట్ర కార్యదర్శి సైకం రాంప్రసాద్, రాష్ట్ర ట్రెజరర్ పాదర్తి శివశంకర్ రావు 13 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఆరికట్ల సుమతినీ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

కనిగిరి టీడీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టీడీపీ నిరసన దీక్ష
- టీడీపీ కార్యాలయానికి తాళం వేసిన పోలీసులు
- మహిళలను నెట్టేసిన వైనం
- టీడీపీ శ్రేణులు, పోలీసుల మధ్య తోపులాట..
- పలువురికి గాయాలు

టీడీపీ కార్యాలయానికి తాళం వేయటంతో నేతల ఆందోళన

గాయపడిన శేషు

ఎస్సీ సెల్ నాయకుడు శేషుపై చేయి చేసుకుంటున్న ఎస్సై దాసరి ప్రసాద్

సీఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తెలుగు మహిళలు

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న నిరాహార దీక్ష ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. నిరాహార దీక్షకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అమరావతి గ్రౌండ్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకుంటున్న క్రమంలో పోలీసులు నిరాహార దీక్షకు అనుమతి లేదని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి తాళం వేసి బయట ఉన్న కార్యకర్తలను చెదరగొట్టారు. కార్యాలయం లోపల ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తాళం తీయాలని కోరిన పోలీసులు స్పందించకపోవడంతో బయట ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆగ్రహించి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడంతో టిడిపి కార్యకర్తలకు, పోలీసులకు తోపులాట జరిగింది. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తుందని టిడిపి మహిళా నేత వాజీద, పార్వతి పోలీసులను నిలదీశారు. తోపులాట జరిగిన క్రమంలో కనిగిరి ఎస్సై దాసరి ప్రసాద్ పామూరుకి చెందిన ఎస్సి సెల్ నాయకుడు శేషు ముఖంపై బలంగా కొట్టడంతో పెదం పగిలి రక్తం కారింది. దీంతో ఆగ్రహించిన తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళలు పోలీసుల నశించాలి. సైకో జగన్ డౌన్ డౌన్ అంటూ.. నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం తాళాలు తీయాలని పోలీసులను డిమాండ్ చేశారు. పోలీసులు అక్రమంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి తాళాలు వేయటం ఏమిటని ప్రశ్నించారు. కార్యాలయం ముందు బైఠాయించిన నాయకులను పోలీసులు బలవంతంగా పోలీస్ వీపులో ఎక్కించుకొని స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో తెలుగు మహిళా వాజీదా నాయకులను కార్యకర్తలను బలవంతంగా పోలీస్ స్టేషన్ కి తరలించడం ఏమిటని పోలీస్ వాహనాన్ని అడ్డుకున్నారు. పోలీసులు వాజీదాను బలవంతంగా నెట్టేసి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్టేషన్ కు తరలించారు. వైసిపి పెట్టే అక్రమ కేసులకు అక్రమ అరెస్టులకు భయపడేది లేదని చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పిచ్చల శ్రీనివాసరెడ్డి , గాయం తిరుపతిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, తమ్మినేని భాస్కర్ రెడ్డి, అరుణ, కరీమున్నీసా ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకర్ల మనవడికి బూచేపల్లి ఆశీస్సులు

విశాలాంధ్ర-దొనకొండ: వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి మనవడు సాయి మహేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా ఎన్ఎన్‌పల్లి గ్రామంలో జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ శాసనసభ్యులు శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారి సాయి మహేష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేశారు. మండలంలోని అన్ని పార్టీల రాజయకీయ నాయకులు, అధికారులతో గ్రామంలో పండగ వాతావారణం నెలకొంది. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, ఎస్ఐ యం.సైదుబాబు, కోఆప్షన్ షేక్.గఫార్, బలూరి శ్రీనివాసరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, కాలూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డి సాధించిన దారా విద్యాసాగర్ బాబు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరుకు చెందిన దారా విద్యాసాగర్ బాబు సంస్కృత విభాగంలో పీహెచ్‌డి సాధించినట్లు ఆయన తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని వర్సిటీలోని తెలుగు ప్రాచ్య విభాగంలో పీహెచ్‌డి చేసినందుకుగాను విద్యాసాగర్ బాబుకు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా పాతంజలి యోగ దర్శనం, వైజ్ఞానిక ప్రయోజనమే అనే అంశంపై ఆచార్య సత్యనారాయణ పర్యవేక్షణలో పరిశోధన బృందం సమర్పించారు. విభాగం అధ్యాపకులు పరిశోధకులు దారా సాగర్ బాబుకు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

జాతీయ లోక్ అదాలత్ 1931 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 1931 పరిశీలించినట్లు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ తెలిపారు. వీటిలో సివిల్ కేసులు13, క్రిమినల్ కేసులు 170, చెక్ బౌన్స్ కేసులు 9, మనోవర్తి కేసులు10,డి.వి.సి కేసులు 3,పెట్టి కేసులు 1714, బి.స్.ఎస్.ఎల్ టెలిఫోన్ కేసులు 12 పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు ఎం.పిచ్చయ్య యాదవ్, జి.ఆనంద్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ లోక్ అదాలత్ లో ఎక్కువగా క్రిమినల్ కేసులు పరిష్కరించడానికి సహకరించిన పోలీస్ సిబ్బందిని జడ్జి అభినందించారు.

ఉత్కంఠగా ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

సత్తా చాటిన బాల బాలికలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : లార్డ్ కృష్ణ ఇండోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ మరియు ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభం అయిన రాష్ట్ర స్థాయి అండర్ 13 బాల బాలికల సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. శుక్రవారం ప్రారంభం అయిన పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలనుండి సుమారు 231 మంది బాల బాలికల క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఆదివారం జరిగిన ముగింపు పోటీలలో బాలికల సింగిల్స్ విజేత గా అనంతపురం కు చెందిన డి.వి.యజ్ఞశ్రీ ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన దీపాటి త్రిష్ట రన్నర్‌గా నిలిచారు. బాలుర సింగిల్‌లో అనంత పురంకు చెందిన డి.వి యజ్ఞానాథ్ విన్నర్‌గా విశాఖపట్నంకు చెందిన కె.చద్విక్ రన్నర్‌గా నిలిచారు. బాలికల డబుల్స్‌లో అనంతపురంకు చెందిన డి వి.యజ్ఞశ్రీ, నెల్లూరుకు చెందిన శ్లోకరెడ్డి విన్నర్‌గా నిలిచారు. వెస్ట్ గోదావరికి చెందిన డి విజయ తేజస్విని, విశాఖపట్నంకు చెందిన పి.వేదిక రన్నర్స్‌గా నిలిచారు. బాలుర డబుల్స్‌లో అనంతపురం కు చెందిన డి.వి యజ్ఞ నాథ్,చిత్తూరు కు చెందిన ఆముదాల ప్రవీణ్ విన్నర్స్ గా,విశాఖపట్నంకు చెందిన కె చద్విక్, కర్నూలుకు చెందిన మహంకాలి జస్వంత్ రన్నర్స్‌గా నిలిచారు. ముగింపు వేడుకలకు కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, డిసిబి బ్యాంక్ మేనేజర్ ఫణికుమార్, కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొని రన్నర్స్ విన్నర్స్‌కు మెమోంటోలు ఆందచేశారు. అసోసియేషన్ ప్రతినిధులు, లార్డ్ కృష్ణ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళి కృష్ణ మెమెంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె.ఎస్ లక్షణ రెడ్డి,లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ చైర్మన్ అద్దంకి మురళి కృష్ణ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి.విజయ కృష్ణ, ట్రెజరర్ అశోక్‌రెడ్డి, రఘు బాబు, లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ సభ్యులు టివి రమణ, అసోసియేషన్ ఇసి మెంబర్ కోడె శ్రీనివాస్, రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతల నిరసనలు

తర్లుపాడు

వెలిగండ్ల

విశాలాంధ్ర-తర్లుపాడు : జాతీయ తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు, రాష్ట్ర మాజీముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ కేంద్రంలో టీడీపీ నాయకులు నిరసన కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తర్లుపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌతకట్ల సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేవలం కక్షపూరిత రాజకీయాలు చేస్తూ ఎలాంటి మచ్చలేని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో అవినీతికి పాల్పడ్డాడన్న అవినీతి మరకను అంటించేందుకు లా అండ్ ఆర్డర్‌ను తన చేతుల్లో పెట్టుకొని విధి నిర్వహణలో నంద్యాలలో ఉన్న చంద్రబాబు నాయుడును పోలీస్ బలగాలతో అక్రమంగా అరెస్టు చేసి విజయవాడ కోర్టుకు తరలించడం జరిగింది అన్నారు. సుదీర్ఘకాలంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆయన జగన్మోహన్ రెడ్డి ఆర్థిక నేరస్తుడుకావడంతో ప్రతిపక్ష నేతలపై బురద జల్లే కార్యక్రమాన్ని మొదలు పెట్టారన్నారు. చంద్రబాబుపై అవినీతి మరకలు అంటించేందుకు వైయస్ రాజశేఖర్‌రెడ్డి అనేక విధాల ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ముందుగా తర్లుపాడు మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డిని, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్యను, మండల టిడిపి యూత్ అధ్యక్షుడుమేకల వెంకట నారాయణను, గుర్రపు శాల నరసింహారావును,గురవయ్య, పెసల వెంకటేశ్వర్లను, పి.గోపీనాథ్ చౌదరిని, ఈర్ల వెంకట య్యను మరియు మండలంలోని టిడిపి నాయకులందరిని ఆదివారం తెల్లవారు జామున ఎస్సై వేముల సుధాకర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వారిని అదుపులోనికి తీసుకొని స్టేషన్లో ఉంచారు. అనంతరం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కాలంగి శ్రీనివాసులు,ఈర్ల పెద్ద కాశయ్య, ఈర్ల శ్రీనివాసులు, పొదిలిఏఎంసీ మాజీ డైరెక్టర్ గోసు వెంకటేశ్వర్లు, పిన్నిక వెంకటయ్య, జి,నారాయణ, వెన్న వెంకటరెడ్డి, బి మూగయ్య, బి,వెంకట నారాయణ, కుందూరు చిన్న కేశవరెడ్డి, ఎస్.కె కాశీం వలి మరియు తెలుగుదేశం కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు దుర్మార్గం

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయడం దుర్మార్గమని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రెండో రోజు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. దివ్యాంగుడు టిడిపి అభిమాని చందా బాల కాశిరెడ్డి ప్రియతమా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు చేయడం దుర్మార్గమని ఇటువంటి పరిపాలన ఎప్పుడు చూడ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బొబ్బ తిరుపతిరెడ్డి, కొండు భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను వెలిగండ్ల పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

దీక్షలు భగ్నం చేసిన పోలీసులు

తాళ్లూరు

విశాలాంధ్ర-తాళ్లూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాళ్లూరు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరాహార దీక్షలు చేపట్టారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శులు ఎస్ కొండారెడ్డి, మానం రమేష్ బాబు ఆధ్వర్యంలో తాళ్లూరులోని ఒంగోలు బస్టాండ్ వద్ద నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించి తెలుగుదేశం పార్టీకి రాష్ట్రంలో నేడు పెరుగుతున్న ఆదరణ తట్టుకోలేక రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా స్కిల్ డెవలప్మెంట్ కేసులో నారా చంద్రబాబు నాయుడుని ఇరికించి అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శిస్తూ ,నినాదాలు చేస్తూ, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరాహార దీక్షలు చేపట్టారు. స్థానిక ఎస్సై బి ప్రేమ కుమార్ తన పోలీసు సిబ్బందితో నిరాహార దీక్ష శిబిరానికి చేరుకొని అనుమతులు లేకుండా ఇలాంటి ఆందోళన చేపట్టరాదని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు వివరించి వారిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక రమేష్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, టీడీపీ నాయకులు రాచకొండ వెంకట్రావు, వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు సూరిబాబు,మైనార్టీ నాయకులు యస్. కె. ఖాసీం సైదా(వలి),విద్యాసాగర్, కోటిరెడ్డి, నాగార్జునరెడ్డి, సత్యం, హుస్సేన్, అన్వర్ బాషా, శ్రీను, మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'అన్నా'ను కలిసిన నరాల ఈశ్వరరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన నరాల ఈశ్వరరెడ్డి ఆదివారం మార్కాపురంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఈసీ మెంబర్‌గా రావడానికి సహకరించిన ఎమ్మెల్యే అన్నాకు ఆయన శాలువ కప్పి సన్మానించారు. అనంతరం ఇసి మెంబర్‌గా నియమితులైన ఈశ్వర్‌రెడ్డికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్నత విద్యను పేద విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థాపించిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని అన్నారు. విశ్వ విద్యాలయంలో ఉత్తమ విద్యను అందిస్తూ మరోవైపు విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు వైస్ చాన్సలర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో పాలకమండలి తగు ప్రణాళిక రూపొందిస్తుందని ఈసీ మెంబర్ నరాల ఈశ్వర రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కంభం కు చెందిన ప్రముఖ వాసవి విద్యా సంస్థల అధినేత గోళ్ల రత్నం బాబు తదతరులు పాల్గొన్నారు.

'మానవత'లో సభ్యత్వం స్వీకరించిన గంగసాని, చప్పిడి

విశాలాంధ్ర-పామూరు : స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, విశ్రాంత ప్రధానో పాధ్యాయులు జొన్నలగడ్డ గోవిందయ్యలు మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యత్వాన్ని స్వీకరించారు. హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ మాధవ భావిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలకు ఆకర్షితులై సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నామన్నారు ముస్ముందు సంస్థ చేపట్టబోయే ప్రజాసేవ కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తామన్నారు.

కొనసాగిన టీడీపీ నాయకుల అరెస్ట్

రెండో రోజు గృహనిర్బంధంలో 'ఉగ్ర'

విశాలాంధ్ర-కనిగిరి : చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని ఆదివారం రెండో రోజున కూడా పోలీసులు గృహ నిర్బంధం చేసి ఇంటికి తాళం వేశారు. ఉగ్ర నివాసముండే కరణం బజార్లో ఏర్పాటు చేసి పోలీసుల పహారా కట్టుదిట్టం చేశారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయటం దుర్మార్గమన్నారు. ధర్మం గెలుస్తుందని చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులకు పాల్పడే ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం.. జగన్ 16 నెలలు జైల్లో ఉన్నారని చంద్రబాబు నాయుడిని 16 నిమిషాలైనా జైల్లో పెట్టాలన్నదే తన జీవిత లక్ష్మమన్నట్లు కక్ష సాధింపు పాల్పడుతున్నారని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడుని ఏ చట్టం ప్రకారం అరెస్టు చేశారని ప్రశ్నించారు. 2021 డిసెంబర్ 19న ఎఫ్ఐఆర్ నమోదైతే నిజంగా అవినీతి జరిగి ఉంటే ఇంతవరకు ఎందుకు చార్జి సీటు వేయలేదని అన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : గత రెండు రోజులుగా తెలుగుదేశం నాయకులను అడుగడుగునా పోలీసులు అవాంతరాలు కల్పిస్తూ తెల్లవారుజామున ఇంటి ముందు ప్రత్యక్షమవుతూ అరెస్టు చేస్తున్నారని మండల తెలుగుదేశం అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం తెలుగు దేశం అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం దుర్మార్గమని శాంతియుతంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియ జేస్తున్న తెలుగు తమ్ముళ్ల నియోజకవర్గ అధ్యక్షులు కేలం భూపాల్ రెడ్డి, యద్దనపూడి సాల్మన్ రాజ్, నియోజకవర్గ బీసీలకు అధ్యక్షులు కసునూరి మౌలాలి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, కొండు భాస్కర్ రెడ్డి, చందా బాలకాశిరెడ్డి,

బొబ్బ తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, కీసర రమణారెడ్డి, ఆవుల మలకొండ రెడ్డి, యర్రగుంట్ల బ్రహ్మయ్యలు శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో బంధించగా వారు ఒక్కడే శాంతియుతంగా నిరసన తెలియజేశారు.

రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి శోభ రాణిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

విశాలాంధ్ర-దర్శి : వైకాపాకు ఒక న్యాయం, ప్రతి పక్షాలకు మరొక న్యాయంగా పోలీసులు పని చేస్తున్నారని, వైఎస్ వివేకానందరెడ్డి కేసులో సిబిఐకి సహకరించని పోలీసులు చంద్రబాబు విషయంలో అత్యుత్సాహం కనపరిచ్చారని టిడిపి నేతలు పేర్కొన్నారు. జగన్

ప్రభుత్వం త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా రాష్ట్ర టిడిపి నియోజకవర్గం కేంద్రంలో నిరాహార దీక్ష చేయాలి కోరింది. అందులో భాగంగా ఆదివారం టీడీపీ ముఖ్య నాయకులు ను పోలీసులు అరెస్ట్ చేశారు. దర్శి మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర టీడీపీ మహిళా అధికార ప్రతినిధి శోభ రాణి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యను హౌస్ అరెస్ట్ చేశారు. అదేవిదంగా దర్శి మండల టీడీపీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, మున్సిపల్ వైస్ చైర్మన్ స్టీఫెన్, పారా గాలెయ్య, పుల్లల చెరువు చిన్న ను పోలీస్ లు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

టీడీపీ నాయకుల గృహనిర్బంధం

విశాలాంధ్ర-ముండ్లమూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆ పార్టీ రాష్ట్ర క్యాడర్ నిరసనలకు పిలుపునిచ్చారు. మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమిపల్లి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాతపూడి తెల్లయ్యలను ఆదివారం పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

అరెస్టు అన్యాయం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఎర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలం ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ప్రతిపక్ష నేత

నంద్యాలలో అరెస్టు చేసిన సందర్భంగా ఆదివారం ఉద యం 6 గంటలకు నటరాజ్ సెంటర్లో పేపరు చదవడానికి వచ్చిన సందర్భంగా తెలుగు దేశం రాష్ట్ర టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టి సుధాకర్‌రెడ్డి, పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కి తీసుకెళ్లడం జరిగింది. మిగతా నాయకులు తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ సమద్ భాష, మండల బీసీ సెల్ అధ్యక్షులు కనికట్ల శ్రీనివాస్ యాదవ్, దొడ్ల శేషాద్రి, దేశ నాగేంద్రబాబు, బాబు ఇస్మాయిల్, పటాన్ కాను, షేక్ రఫీ, తంగిరాల చెన్నారెడ్డి, తెలుగుదేశం నాయకులు అందర్నీ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లోనే ఉంచడం జరిగింది. చంద్రబాబు నాయుడుకి నిరసనగా పోలీస్ స్టేషన్లోనే తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసన తెలిపారు.

జగనన్న పాలనలోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మండలంలోని ఎంపీచెరువు, బసినేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, ఆర్బీకేలు, జగనన్న పాల వెల్లువ, వైఎస్సార్ క్లినిక్ లను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య పాలన సాకారం చేయడంతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా ఇంటి వద్దకే అందుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిల్చిందని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ బి. వెంకట్రాజు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్, పలువురు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మోక్షగుండం, ఖాజీపురం రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని మోక్షగుండం నుండి ఖాజీపురం వరకు రూ. 2 కోట్ల 60 లక్షలతో నిర్మించిన తారు రోడ్డును ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ బాలునాయక్ లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల సంక్షేమంతో పాటు రాష్ట్రభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు, బాలునాయక్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ బండ్లమూడి వెంకటరాజు, వైస్ ఎంపీపీ డి. ఖాజామియా, ఎంపీడీఓ టి పార్వతి, సర్పంచ్, ఎంపీటీసి, పలువురు అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మేదరమెట్లలో ఢిల్లీ పబ్లిక్ స్కూలుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అత్యంత ఆధునిక హంగులతో ధృతి డెవెలపర్స్ వారు మేదరమెట్లలో నిర్మిస్తున్న అక్షర కాపిటల్ సిటీలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలుకి వేదపండితుల మంత్రోచ్ఛారణాల మధ్య, అత్యంత వైభవంగా ఆదివారం ఉదయం శంకుస్థాపన జరిగింది. ఈ శంకుస్థాపనలో ధృతి డెవెలపర్స్ ఛైర్మన్ గబ్బిట మణికుమార్, పిఎల్ రమేష్, మంకలా రమేష్ ,జి సుధాకర్, ఇప్ప శ్రీనివాస్, ఆర్ శ్రీనివాస్, కె అంకారావు, పైనం ఏడుకొండలరెడ్డి, ఇతర ధృతి డెవెలపర్స్ డైరెక్టర్లు, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహణ అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మణికుమార్ మాట్లాడుతూ, "ధృతి డెవెలపర్స్ తరుపున ఎనభై ఎకరాల సువిశాల వెంచర్ లో మేము అక్షర కాపిటల్ సిటీని నిర్మిస్తున్నాం. ఇప్పటికే ప్రభుత్వం, ఉడా తరపున అన్ని అనుమతులు పొందిన ఈ లేఅవుట్ లో ఎనిమిదిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్మాణం చేసేందుకు శ్రేయోభిలాషుల అభినందనల మధ్య శంకుస్థాపన చేశాం. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించటంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సంస్థలకి దేశవ్యాప్తంగా గొప్ప పేరు ఉంది. అలాంటి ప్రఖ్యాత సంస్థ ఏర్పాటు కావటం మేదరమెట్లకి మణిహారంగా వెలుగొందుతుందని, గ్రామ అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని మాకు నమ్మకం ఉంది." అన్నారు. డైరెక్టర్ పి. ఎల్. రమేష్ మాట్లాడుతూ, "సువిశాలమైన ఎనిమిదిన్నర ఎకరాల ప్రాంగణంలో, ఫైవ్ స్టార్ వసతులతో ఈ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్మాణం పూర్తిచేసి, వచ్చే అకడమిక్ సంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభించాలని సంస్థ మేనేజ్మెంట్ భావిస్తోంది. గోల్ఫ్ కోర్స్ వంటి ఆకర్షణలతో, స్పోర్ట్స్, గేమ్స్ లలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చే ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్, మేదరమెట్ల బ్రాంచ్ ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని బ్రాంచ్ ల కన్నా మంచి పేరు తెచ్చుకుంటుందని నమ్ముతున్నాను" అన్నారు. సిహెచ్. ఎ. రామరాజు, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆంధ్రప్రదేశ్ జీఎం మాట్లాడుతూ, "ఇప్పుడు మేదరమెట్లలో కట్టబోతున్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మన రాష్ట్రంలో పంతొమ్మిదవది, దేశంలో 327వది. సంస్థ ఉన్నత విలువలకు అనుగుణంగా నిర్మాణం చేయటంతో పాటు, 2024-25 విద్య సంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తాం. ముందుగా 600 మంది విద్యార్థులతో ప్రారంభమయే స్కూలు, తరువాత సంవత్సరాలలో విద్య సంవత్సరానికి 1000 మందికి పరిమితమవుతుంది. రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి గారు, బాచిన కృష్ణ చైతన్య గారు, ఇతర స్థానిక నాయకులు, అధికారులు మాకు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం." అన్నారు. క్రికెట్ గ్రౌండ్, రన్నింగ్ ట్రాక్, ఫుట్ బాల్ గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్, హార్స్ రైడింగ్, గోల్ఫ్ కోర్స్, బాడ్మింటన్ కోర్ట్, వంటి అన్ని హంగులతో, లక్షన్నర చదరపు అడుగుల వైశాల్యంతో, ఐదు అంతస్థుల భవనాలతో ప్రారంభమయే ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్.. ధృతి డెవెలపర్స్ వారి అక్షర కాపిటల్ సిటీకే కాక మేదరమెట్ల ప్రాంతమంతటికీ అభివృద్ధి ప్రదాత అవుతుందన్నారు.

దివ్యాంగునికి బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని పొదలకుంటపల్లి గ్రామంలో నివాసముంటున్న దామెర్ల మునీశ్వరమ్మ కుమారుడు రంగయ్య పూర్తి అంగ అంగవైకల్యంతో మంచానికే పరిమితమైన విషయాన్ని గుర్తించిన యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యులు వెంటనే స్పందించి 25 కేజీల రైస్ ప్యాకెట్‌ను ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలోఅపద కష్టాల్లో ఉన్నవారికి మా సభ్యుల సహకారం అందిస్తామని తెలుపుతూ మునీశ్వరమ్మ కుటుంబాన్ని చేయూత అందించి వారి కళ్ళల్లో ఆనందాన్నిమోముల్లో చిరు నవ్వును చూశామని ఆసమయంలో మాకు నిజమైన ఆనందం, సంతోషం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రత్నం,నాగరాజు,శ్రీనివాసులు, సిద్దయ్య, నాయబ్ పాల్గొన్నారు.

హలో మాల - చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మాల మహానాడు గిద్దలూరు నియోజకవర్గ అధ్యక్షులు మంచా సాయి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆదివారం మాల మహానాడు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మతోటి ఫౌలు చేతుల మీదుగా హలో మాల - ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఫౌలు మాట్లాడుతూ మాలమహానాడు జాతీయ కమిటీ అధ్యక్షులు జి. చెన్నయ్య గారి ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఏస్సీ కుల వర్గీకరణకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ ప్రాంగణంలో జాతీయ మాల మహాధర్నానకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. సాయి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలోని మాల సోదరులు అధిక సంఖ్యలో మహాధర్నా కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు వినుకొండ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు బదుగు సాల్మన్, ప్రధాన కార్యదర్శి రాయిని చిన్నా, ప్రకాశం జిల్లా కార్యదర్శి పల్లపాటి భాస్కర్ రావు, కమిటీ సభ్యులు దార్ల. సురేష్ ఉన్నారు.